క్లుప్తంగా

పంట నమోదు పత్రాల పంపిణీ



రైతులకు పత్రాలు పంపిణీ చేస్తున్న ఏఓ

రుద్రవరం: ఖరీఫ్‌లో పంట నమోదు చేసుకున్న రైతులకు ధ్రువ పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు ఏఓ శ్రీకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని ఆలమూరు, చిత్రేనిపల్లె ఆర్‌బీకేల వద్ద శుక్రవారం రైతులకు ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 9,933 మంది రైతులు పంట నమోదు చేసుకున్నారని అన్నారు. ఇప్పటి వరకు 2,550 మంది రైతులకు ధ్రువ పత్రాలు పంపిణీ చేశామని, మిగిలిన రైతులకు కూడా త్వరలోనే అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ రాజు, ఆర్‌బీకే సిబ్బంది ఉన్నారు.

కొండుపల్లెలో అష్టావధానం



అష్టావధాని మురళిని సన్మానిస్తున్న దృశ్యం

ఉయ్యాలవాడ: మండలంలోని కొండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అష్టావధాని ఆముదాల మురళి ఆధ్వర్యంలో అష్టావధానం నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు అవధానం ప్రక్రియ, ఎంపిక చేసుకునే ప్రశ్నలు, అక్షరాలు, పదాలను జోడించడం తదితర అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఒక పద్యం, వచన కావ్యం తీసుకుని అష్టావదానం చేశారు. అనంతరం హెచ్‌ఎం నరసింహుడు, ఉపాధ్యాయ బృందం అష్టావధాని సన్మానించారు.

పొలంబడిపై అవగాహన

శిరివెళ్ల: కోర్సు శిక్షణకు శిరివెళ్లకు వచ్చిన మార్కాపురం ఎస్.ఎస్ కళాశాల ఏజీబీఎస్సీ విద్యార్థులకు శుక్రవారం పొలంబడిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రైతు భరోసా కేంద్రం పరిధిలో వరి పైరుపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. విత్తనాలు, ఎరువులు, మందులు, పంట సాగు, తెగుళ్లపై ఏడీఏ రాంమోహన్‌రెడ్డి, ఏఓ సుధాకర్ అవగాహన కల్పించారు. అంతకు ముందు ఎంపీపీ నాయక్ వసీం అధ్యక్షతన వ్యవసాయ మండల సలహా కమిటీ సమావేశం జరిగింది. సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని, రైతులకు పంటల సాగుపై మెలకువలు నేర్పాలని ఎంపీపీ సూచించారు.

ఆయుర్వేదంతో ఆరోగ్యం



మందులు అందిస్తున్న వైద్యాధికారి యశోద

నంద్యాలటౌన్: ఆయుర్వేదంతోనే పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఆయుష్ విభాగం ఆయుర్వేద వైద్యాధికారి యశోద అన్నారు. శుక్రవారం పట్టణంలోని మూలసాగరం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆయుర్వేదంలో చెప్పిన విధంగా సాత్వికాహారం తీసుకుంటూ జీవనం సాగించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందుతామన్నారు. నిత్య జీవితంలో ఆహారంగా తీసుకునే కూరగాయలు, ఆకుకూరలు ఆయుర్వేద పరంగా ఏఏ రోగాలకు ఉపయోగపడతాయో వివరించారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేశారు.

అమరవీరులను స్మరించుకుందాం



మాట్లాడుతున్న రేంజ్ అధికారి శ్రీపతినాయుడు

రుద్రవరం: విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులందరినీ స్మరించుకుందామని రుద్రవరం రేంజి అధికారి శ్రీపతినాయుడు అన్నారు. స్థానిక అటవీ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం అటవీ అమర వీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా అటవీ సంరక్షణకై పోరాడి ప్రాణాలు కోల్పోయిన అధికారుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజి అధికారి ముర్తుజా, ఎఫ్‌ఎస్‌ఓలు, ఎఫ్‌బీఓలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

గోస్పాడు: మండల కేంద్రమైన గోస్పాడులో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరిని విజయవంతం చేయాలని పోస్టర్లను విడుదల చేశారు. సీపీఎం కార్యదర్శి చెన్నయ్య, మార్కు మాట్లాడుతూ ఈ నెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కరిముల్లా, వీరభద్ర, మోషె తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే సీఎం కావాలంటున్న ప్రజలు

- విప్లవాత్మక పరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి



సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

నంద్యాల(సిటీ): రాష్ట్రానికి మళ్లీ జగనే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. శుక్రవారం పట్టణంలోని రైతునగరం-1 సచివాలయంలో 'వార్డుకు పోదాం' కార్యక్రమంలో భాగంగా 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ నేలటూరి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వార్డు పరిధిలో నాలుగున్నరేళ్లుగా జరిగిన అభివృద్ధిని ప్రదర్శించే సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా విప్లవాత్మక పరిపాలన అందిస్తూ.. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ప్రజలకు వార్డు పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను, రూ.16 కోట్లతో అనేక అభివృద్ధి పనులు జరిగిన తీరును గణాంకాలతో సహా వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పీపీ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, మెప్మా సీఎంఎం విజయభాస్కర్‌రెడ్డి, మణిమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వార్డుకు పోదాం కార్యక్రమానికి 35వ వార్డు కౌన్సిలర్ బషీద్, మున్సిపల్ ఇంజనీర్లు రమణమూర్తి, అధికారులు హాజరయ్యారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

గోస్పాడు: జిల్లెల్లలో పల్లెకుపోదాం కార్యక్రమాన్ని ఎంపీపీ ఆర్థర్ సైమాన్, ఈఓఆర్డీ అనసూయ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామానికి రూ.28.88 కోట్లను అర్హులైన వారికి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అందజేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబులమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): అయ్యలూరు గ్రామ సచివాలయం-2 పరిధిలోని ప్రజలకు రూ.17.45 కోట్ల మేర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని ఎంపీడీఓ సుదుణశ్రీ తెలిపారు. నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. అయ్యలూరు గ్రామ సచివాలయం-2 పరిధిలోని 6,372 మందికి 33 పథకాల ద్వారా రూ.17.45 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మహీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పలత, ఎంపీటీసీ రషీద్, వైఎస్సార్‌సీపీ నాయకులు రవికుమార్‌రెడ్డి, బసవేశ్వర్‌రెడ్డి, షఫీ, కటారి బాలుడు, రాంపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: ప్రజా సంక్షేమం కోరే జగనన్నే మళ్లి ఏపీకి సీఎం కావాలని ఎంపీపీ నాయక్ వసీం అన్నారు. శనివారం స్థానిక 2 వ గ్రామ సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. 2 వ సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధి పేరిట ప్రభుత్వం రూ. 28 కోట్ల వెచ్చిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బీ. అబ్దుల్ సలాం, సర్పంచు సాలమ్మ, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం: మండల కేంద్రమైన రుద్రవరం-2వ సచివాలయం వద్ద నోడల్ అధికారి శ్రీనివాస శర్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ప్రసాదరెడ్డి, మండల కన్వీనర్ నాగేష్ శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలోని ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా రూ.19.84కోట్లు ప్రయోజనం చేకూరిందని వివరించారు కార్యక్రమంలో నాయకులు కేసీ నరసింహ్ములు, జయరాముడు, బ్రహ్మం ముత్తలూరు మధు తదితరులు ఉన్నారు.

దొర్నిపాడు: మండలంలోని చాకరాజువేముల గ్రామంలో ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పాదాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి ప్రభుత్వం వివిధ పథకాలు, అభివృద్ధి పనులకు రూ.47.89 కోట్లు ఖర్చు చేసిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శకుంతలారెడ్డి, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి: జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ షేక్.బాబులాల్ పర్యవేక్షణలో శుక్రవారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని 1వ సచివాలయ పరిధిలో కన్వీనర్ బషీర్, బాషా, జిలాన్ 'పల్లెకు పోదాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని బ్రోచర్ ద్వారా వివరించారు.

సమన్వయంతో గ్రామాల అభివృద్ధి

ఉయ్యాలవాడ: ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకెళ్తే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ సూచించారు. శుక్రవారం మండలంలోని అల్లూరు గ్రామ సచివాలయం ఆవరణలో ప్రభుత్వ సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీపీ, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, గ్రామమాజీ సర్పంచ్ ఆరికట్ల శివరామక్రిష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కూలూరు రామక్రిష్ణారెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్‌రహీమ్, మండల వ్యవసాయాధికారి రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.



జిల్లెల్లలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



శిరివెళ్లలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ప్రజా ప్రతినిధులు



రుద్రవరంలో జెండాను ఎగుర వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చాకరాజువేములలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



అల్లూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, అధికారులు

మేలు జరిగి ఉంటేనే ఓటేయండి

ఆళ్లగడ్డ : అక్కచెల్లమ్మలు, అమ్మా తల్లులూ!.. ఈ నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మీకు ఎంతో మేలు జరిగిందని మీ మనసాక్షి భావిస్తేనే వచ్చే ఎన్నికల్లో తిరిగి జగనన్నకు ఓటు వేసి పట్టం కట్టాలని ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని బాచేపల్లి గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం ఈఓపీఆర్డీ తహీర్ హుస్సేన్ అధ్యక్షతన 'పల్లెకు పోదాం' కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. నాలుగురేళ్లలో వివిధ పథకాల ద్వారా గ్రామానికి చేకూరిన లబ్ధి రూ 26,21,75,256 లకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొట్టి నాగేశ్వర రావు, మండల జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు గంగుల రామిరెడ్డి, రాటాల శీను, నాగయ్య, పెద్దయ్య శివశంకర్‌రెడ్డి ఉన్నారు

ప్రజల దీవెనలే కొండంత అండ

ప్రజలను అన్నివిధాలుగా మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల దీవెనలే కొండంత అండ అని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కూలూరు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని చింతకుంట వార్డు సచివాలయం ఆవరణలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వరప్రసాద్‌రెడ్డి, మాబాషా, పాములేటి, హేమలత, సింగిల్‌విండో అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, శివనాగిరెడ్డి, రాజరెడ్డి నజీర్ ఉన్నారు



ఆళ్లగడ్డలో జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలన




మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

- ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి
- చిన్నవంగలిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

చాగలమర్రి: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో 2వ రోజు ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామగుర్విరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ వీరభద్రుడు, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డితో పాటు కలిసి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి సమస్యలను తెలుసుకొని అప్పటికప్పుడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ.. గడప గడప ద్వారా ఆయా గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి సచివాలయానికి రూ. 20లక్షలు ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జి.గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషు రమేష్, ఎంపీటీసీ సభ్యులు పత్తినారాయణ, సర్పంచ్‌లు మౌలిబాషా, గోవిందయ్య, షరీఫ్, మాజీ సర్పంచ్‌లు చంద్రశేఖర్‌రెడ్డి, ఏర్రం పుల్లయ్య, మండల నాయకులు రామకృష్ణారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, పాములేటి, బయ్యన్న, వెంకటసుబ్బారెడ్డి, వెంకట్రామిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోవుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



ఆవులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికారులు

నంద్యాల(సిటీ): గోవుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆవులను ఐటీడీఏ ఆధ్వర్యంలో లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసిన గిరిజనులకు అప్పగించారు. మున్సిపల్ టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న జీవన స్థితిగతుల ఆధారంగా ప్రజలు గోవులను పట్టించుకోవడం లేదన్నారు. ప్లాస్టిక్ కవర్లు, చెత్త తదితర వ్యర్థాలను తిన్న ఆవులు ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాయన్నారు. వీటన్నింటిని అరికట్టడానికి నంద్యాల పట్టణంలో త్వరలోనే గోశాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారిని చైతన్య పరచడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, నాయకులు జాకీర్‌హుస్సేన్, శంకర్‌రెడ్డి, బాల ఉసేని తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో నాణ్యమైన ఔషధాలు

నంద్యాల టౌన్: నాణ్యమైన ఔషధాలు అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద రైతునగరంలో శుక్రవారం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో నాణ్యమైన ఔషధాలను తక్కువ ధరల్లో అందించేందుకు జనరిక్ ఔషధ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జాకీర్ హుస్సేన్, దేశం సుధాకర్ రెడ్డి, అనిల్‌అమృతరాజ్, రత్నబాబు చౌదరి, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి

నంద్యాల(న్యూటౌన్): మునిసిపాలిటీలో పని చేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పాకు వినతి పత్రాన్ని అందజేశారు. సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, మహ్మద్ గౌస్, క్రిష్ణయ్య, భాస్కరాచారిలు మాట్లాడుతూ మునిసిపాలిటీలో పనిచేస్తూ కార్మికులు తులసిరాం, బసవయ్యలు మృతి చెందారన్నారు. వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

అవి-ఇవి

టపాకాయల దుకాణాలు ఊరి బయట ఏర్పాటు చేయాలి

నంద్యాల(న్యూటౌన్): టపాకాయల దుకాణాలను ఊరిబయట ఏర్పాటు చేయాలని విద్యార్థి, యవజన సంఘాల నాయకులు ధనుంజయుడు, నాగరాముడు, రాజు నాయుడు, రఫి కోరారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న టపాకాయల దుకాణాల ఎదుట నిరసన కార్యక్రమం చేశారు. వారు మాట్లాడుతూ టపాకాయల దుకాణాల వల్ల మైదానాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ఐదు వందల మంది విద్యార్థులు ఉన్న మూడు హాస్టళ్లు ఉన్న చోట టపాకాయల దుకాణాల నిర్వహణకు ఎలా అనుమతులు ఇస్తారన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు

మిడుతూరులో రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలు

నంద్యాల(న్యూటౌన్): జిల్లాలోని మిడుతూరులో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు అండర్ -14 రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ శివకుమార్, ఏపీ పీఈటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, బత్తుల రవికుమార్ శుక్రవారం తెలిపారు. బేస్ బాల్ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి బాలబాలికలు పాల్గొంటారన్నారు.

జాబ్‌మేళాలో 20 మంది ఎంపిక

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నిర్వహించిన మినీ జాబ్‌మేళాలో 70 మంది నిరుద్యోగులు హాజరైనట్లు ఉపాధి కల్పన అధికారి దీప్తి, ప్రిన్సిపాల్ శశికళ శుక్రవారం తెలిపారు యూనిమోని ఫైనాన్షియల్, ఎమ్మెస్ మోటర్స్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించగా 20 మంది ఎంపికయ్యారని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ అన్సర్, కో ఆర్డినేటర్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడులు ఆపాలి

నంద్యాల(న్యూటౌన్): పాలస్తీనా పై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని కోరుతూ శుక్రవారం వామపక్షపార్టీల ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, సీపీఐ నాయకులు సోమన్న, పుల్లా నరసింహులు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి నిర్ణయాలకు అనుగుణంగా పాలస్తీనా భూభాగాల నుంచి ఇజ్రాయిల్ పూర్తిగా తప్పుకోవాలన్నారు. కార్యక్రమంలో తోటమద్దులు, గౌస్, లక్ష్మణ్, వెంకటలింగం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నంద్యాల(అర్బన్): పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డీ1, డీ2 ఏఈలు నాగరాజు, రామయ్య శుక్రవారం తెలపారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, విద్యుత్ స్తంభాల పరిశీలనలో భాగంగా పట్టణంలోని సంతగేటు, జగజ్జనని గుడి ఏరియా, మూలమట్టం, ఫారుఖ్ నగర్, గుడిపాటిగడ్డ, నడిగడ్డ, శ్రీనివాసనగర్, బైటిపేట, సంగపేటలతో పాటు డీ2 పరిధిలోని ఎన్‌జీఓ కాలనీ, ఎస్‌బీఐ కాలనీ, టెక్కె, నూనెపల్లె, నర్స్‌క్వార్టర్స్, టీచర్స్ కాలనీ, నౌమాన్ నగర్, గిరినాథ్ సెంటర్, విశ్వనగర్, భరతమాత గుడి వీధి తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

ఆటోలో చోరీ

బొమ్మలసత్రం: ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికుడి నుంచి రూ.50 వేలు చోరికి గురైన ఘటన శుక్రవారం పట్టణంలో చోటు చేసుకుంది. ఒకటవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు వేల్పనూరు గ్రామానికి చెందిన రామయ్య ఇంటి నిర్మాణం నిమిత్తం కావలసిన వస్తువుల కోసం పట్టణానికి వచ్చాడు. స్థానిక శ్రీనివాస సెంటర్లో బస్ దిగి నూనెపల్లెకు ఆటో ఎక్కాడు. రామయ్య పక్కనే ఉన్న దొంగ జేబును బ్లేడ్‌తో కోసి రూ.50 వేలు చోరీ చేశాడు. ఆటో దినగిన రామయ్య కొంత సమయానికి డబ్బు చోరికి గురైనట్లు గమనించాడు. వెంటనే స్థానిక ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఘనంగా టిప్పు సుల్తాన్ జయంతి

నంద్యాల(న్యూటౌన్): ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్లో శుక్రవారం ఆకుమల్ల రహీం ఆధ్వర్యంలో టిప్పు సుల్తాన్ 274వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ కోఆప్షన్ మెంబర్ సుబ్రమణ్యం, టీచర్ అబ్దుల్ అజీజ్‌లు పాల్గొని టిప్పు సుల్తాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

అల్లరి మూకలకు జైలు శిక్ష

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని అల్లరి మూకలకు సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రామిరెడ్డిగారి బలరామిరెడ్డి జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించారని పోలీసు సిబ్బంది శుక్రవారం తెలిపారు. రామకృష్ణ పీజీ కాలేజి బ్రిడ్జి వద్ద ఈ నెల 7వ తేదీ రాత్రి కొందరు యువకులు రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం దాడులు చేసుకోవడం గమనించిన స్థానికులు రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం అక్కడికి చేరుకున్న పోలీసులు నీలివిక్రంసాయి అనే యువకుడిని అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. మరో కేసులో రాణి మహారాణి థియేటర్ వద్ద క్రాంతి నగర్‌కు చెందిన గాలిబోయిన బ్రహ్మేంద్ర మద్యం సేవించి వాహనం నడుపుతుండగా ట్రాఫిక్ పోలీసులు అతనిని అదుపులోనికి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఐదు రోజుల జైలు శిక్ష విధించారు.

నేడు సాహితీ సదస్సు

నంద్యాల(వ్యవసాయం): జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో శనివారం సాహితీ సదస్సు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు శ్రీనివాస మూర్తి శుక్రవారం తెలిపారు. స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు సాహితీ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. సదస్సుకు సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, కళారాధన గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్, డాక్టర్ రవికృష్ణ, రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి హాజరవుతారన్నారు.

పుస్తకాల పంపిణీ

చాగలమర్రి: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గవర్నమెంట్ ఆఫ్ ఏపీ, సర్వశిక్ష అభియాన్ సంయుక్తంగా అందించిన వృత్తి విద్యా కోర్సుకు సంబంధించి 9, 10వ తరగతి విద్యార్థులకు ఐటీ, ఎలక్ట్రానిక్స్ పుస్తకాలను హెచ్‌ఎం ఎం.కోటయ్య శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒకేషనల్ కోర్సు ట్రైనర్స్ ఇ బాలయ్య, ఎస్.మధురిమ, పీఈటీలు దాదాపీర్, భారతి పాల్గొన్నారు.